వీధి దుకాణాలు తరలించేందుకు సహకరించాలి

● సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, మార్చి 1: పట్టణంలోని సాగర్‌రోడ్డులో ఉన్న వీధి దుకాణాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు కోరారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వీధి దుకాణాదారులు, మాజీ ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ పెరుగుతుందని, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వీధి దుకాణాలను ఇతర ప్రదేశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు చోట్ల వీధి విక్రయదారుల కోసం స్థలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీటిని అందరూ కలిసి పరిశీలించి వారికి అనుకూలమైన ప్రదేశానికి తరలి వెళ్లేందుకు సహకరిస్తామన్నారు. సమావేశంలో సీఐలు నాగార్జున, వీరబాబు, తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శర్మ, అధికారులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

రంజాన్ మాసంలో కనీస సౌకర్యాలు కల్పించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ సూచించారు. శనివారం అఖిలపక్ష నాయకులు, ముస్లింలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తాగునీరు, విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డీఏఓ శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీఓలు శేషగిరి శర్మ, శ్రీనివాసమూర్తి, ఎంపీఓ రమేశ్, విద్యుత్ ఏడీఏ కె.రవికుమార్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 1: మహిళలు బాగా చదువుకొని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ఆమె జిల్లా కేంద్రంలోని దుర్గాబాయి మహిళా శివు వికాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. మహిళలు చదువుకుంటే ఏదైనా సాధించగలరని, వయసుతో చదువుకు సంబంధం లేదన్నారు. నేడు పెద్ద కంపెనీలు స్థాపించిన వారు సైతం 50 ఏండ్ల తర్వాతే ఆ పని చేశారని పేర్కొన్నారు. ఇంటి పని చేస్తూ పిల్లలను చూసుకుంటూ టైలరింగ్ చేయడమనేది గొప్ప విషయమని, పనితో పాటు చదువు కూడా కొనసాగించాలని సూచించారు. దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో కుట్టు మిషన్లు సరిపోను లేవని మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే 30 మిషన్లు ఇస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, హరిత, అనిత ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువాలి

నల్లగొండ : బాలికలు కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకులాన్ని మె తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి వారి విషయ పరిజ్ఞాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు వార్తా పత్రికలు, పుస్తకాలు చదువాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం వంట గది, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ షాహీన్ షేక్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు

మాడ్గులపల్లి : మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్వే నం.257లో తాసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఆమె పరిశీలించారు. మండల కేంద్రంలో మూడెకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించామని, త్వరలో టెండర్లు పిలిచి కార్యాలయాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తాసీల్దార్ సురేశ్, ఎంపీడీఓ తిరుమలస్వామి, ఆర్ఐ రేణుక ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు ప్రముఖుల పరామర్శ


కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, మార్చి 1 : మండలంలోని అమ్మనబోలు గ్రామ మాజీ సర్పంచ్ బద్దం వరమ్మా రాంరెడ్డి మాతృమూర్తి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం వారి ఇంటికి వెళ్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ ఈత మాధవీనర్సింహా, బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ పాలన అంటేనే కరెంటు కోతలు

● సింగిల్ విండో మాజీ చైర్మన్ చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న నక్క చంద్రశేఖర్

మర్రిగూడ(నాంపల్లి),మార్చి 1 : కాంగ్రెస్ పాలన అంటేనే కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలని సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్ విమర్శించారు. శనివానం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాత్రి పగలూ తేడా లేకుండా కరెంటు కోతలు పెరిగిపోయి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మార్చి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, మండల యువజన నాయకుడు బుడిగపాక గోవర్ధన్, గౌరు కిరణ్, గంజి సంజీవ, ఎద్దుల యాదగిరి పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాఘవాచారి

నల్లగొండ రూరల్, మార్చి 1: రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే తమ లక్ష్యమని స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంజమూరి రాఘవాచారి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని విశ్వకర్మ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడిగా రాచకొండ గిరి, ప్రధాన కార్యదర్శిగా ఇనుగుర్తి గోపి, కోశాధికారిగా కటకం రమేశ్ చారి, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి మట్లాడుతూ ఇటీవల అక్రమ రికవరీల పేరిట పోలీసుల వేధింపులు అధికమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, పాశం రాంరెడ్డి, జూకురి రమేశ్, పూర్ణాచారి, సత్యం, నాగర్జునాచారి, సత్యనారాయణ, మదనాచారి, గొట్టిముక్కల చంద్రశేఖర్, విష్ణుమూర్తి, కృష్ణకుమార్, చంద్రశేఖర్, భీష్మాచారి, విఠలాచారి పాల్గొన్నారు.

చిట్టీల వ్యాపారిపై కేసు

గుర్రంపోడ్, మార్చి 1: మండల కేంద్రానికి చెందిన చిట్టీల వ్యాపారి తమకు డబ్బులు ఇవ్వకుండా పరారయ్యాడని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన గంగసాని అంజయ్య, ఆయన కుమారుడు గంగసాని సతీశ్ చిట్టీల వ్యాపారం నిర్వహించేవారు. వారు సుమారు 85 మంది నుంచి రూ.1.76 కోట్లను వసూలు చేశారు. చిట్టీలు వేసిన వారికి డబ్బులు ఇవ్వకుండా పరారయ్యారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన బాధితుడు దాసరి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. శనివారం మరో 25 మంది బాధితులు అతడిపై ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్రం వివక్ష

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

జాన్‌వెస్లీకి స్వాగతం పలుకుతున్న సీపీఎం నాయకులు

రామగిరి, మార్చి 1: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై పూర్తిగా వివక్ష చూపిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన తర్వాత తొలి పర్యాయం నల్లగొండకు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు నల్లగొండ చర్లపల్లి బైపాస్ వద్ద ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం భారీ బైక్‌ర్యాలీతో గడియారం సెంటర్‌కు చేరుకొని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే బోగీల ఫ్యాక్టరీతోపాటు తెలంగాణలో పొడిగించే మెట్రో రైల్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మూసీ ప్రక్షాళనకు నిధులు కేటాయిండకపోవడం చూస్తే కేంద్రం దానిని వ్యతిరేకించినట్లుగా స్పష్టమవుతుందన్నారు. నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, 8 మంది ఎంపీలు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. వారు బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు తెలంగాణలో కులగణకు తాము మద్దతిస్తున్నామంటూనే, కేంద్రంలో కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి కేవలం రూ.85 కోట్లు మాత్రమే విడుదల చేయడం వల్ల గ్రామీణ ప్రాంత కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే అసెంబ్లీ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలల్లో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలయ్యేలా బడ్జెట్ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. 42శాతం బీసీ కులగణన ఆమోదం చేస్తూ అసెంబ్లీలో తీర్మానంచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగి వారం రోజులైనా అందులో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల జాడపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 2 నుంచి 31 వరకు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా ఉంటుందన్నారు. సమావేశంలో సీపీఎం న్యాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, ప్రభావతి, బి.వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం పాల్గొన్నారు.

ఆడ బిడ్డల పెండ్లికి కంచర్ల సోదరుల కానుక

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల, మార్చి1: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఆడ బిడ్డ పెండ్లికి బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందిస్తున్న సాయాన్ని రూ.30వేల నుంచి రూ.50వేలకు పెంచారు. ఇటీవల వివాహమైన గ్రామానికి చెందిన వేముల నీలమ్మ, కమ్మలపల్లి సునీత, పాలకూరి నీలమ్మ కుటుంబ సభ్యులకు వారు రూ.50వేల చొప్పున అందించగా శనివారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుంకరి యాదగిరిగౌడ్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, నాయకులు సుంకరబోయిన నరసింహయాదవ్, పాకాల లింగస్వామి, చిన్న నరసింహ, ఉయ్యాల నరసింహ, ఎండీ బషీరొద్దీన్, బెలిజ సత్యనారాయణ, ఆడెపు భిక్షం, రూపాని నరసింహ, వేముల భిక్షం, సాగర్ల గంగరాజు పాల్గొన్నారు.

పీపీవీఎఫ్ఆర్ శిక్షణలో కేవీకే రైతుల ప్రతిభ

శాస్త్రవేత్తల నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కేవీకే రైతులు

త్రిపురారం, మార్చి 1: ప్రొటక్షన్ ఆఫ్ ప్లాంట్ వర్సెస్ అండ్ ఫార్మర్స్ రైట్స్(పీపీవీఎఫ్ఆర్)పై శుక్రవారం మెదక్ జిల్లా జహీరాబాద్ కేవీకేలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. వ్యవసాయంలో పాటించే మెళకువలపై అక్కడి రైతులకు అవగాహన కల్పించినట్లు కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేట్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు తెలిపారు. కుంకుడు సాగు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్న చందంపేట రైతు లోకసాని పద్మారెడ్డి, పంచరత్న అనే వరి రకాన్ని అభివృద్ధి చేసి ఐదు సంవత్సరాలుగా సాగు చేస్తున్న త్రిపురారం మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన ఆంజనేయులు తాము పాటిస్తున్న మెళకువలను అక్కడి రైతులకు వివరించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో మెళకువలు పాటించడంతో పాటు తోటి రైతులకు అవగాహన కల్పిస్తున్న వీరికి డాక్టర్ త్రిలోచన మోహనమిత్ర, డాక్టర్ షేక్ ఎన్.మీరా ప్రశంసాపత్రాలు అందించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి

చిట్యాల : లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తిలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. క్లబ్ కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ సహకారంతో మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, హెచ్ఎం పి. కరుణాకర్, క్లబ్ కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు పాటి మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్, డెరైక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో వైద్య శిబిరం

మిర్యాలగూడటౌన్, మార్చి1: పట్టణంలోని సీతారాంపురంలో మాజీ కౌన్సిలర్ మలగం రమేశ్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కేక్ కట్ చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు

కట్టంగూర్, మార్చి1 : మండలంలోని పామనుగుండ్ల రైతు వేదికలో శనివారం మదర్ థెరిస్సా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పొలిశెట్టి జూలియన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సంస్థ ద్వారా 450 మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి జయసుధను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాగమణి, నవ్య, లూర్థురాజ్, కుశలవరెడ్డి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

హాలియా, మార్చి 1 : అనుముల మండలం పేరూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతిని తుంగతుర్తి జట్టు, రెండో బహుమతిని అనుముల జట్టు, మూడో బహుమతిని ఆలగడప జట్టు గెలుచుకున్నాయి. విజేతలకు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి బహుమతులు అందించారు. సీఐ ఆంజనేయులు, కుందూరు వెంకట్‌రెడ్డి, కొండూరు శోభన్‌బాబు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

● పల్లా దేవేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

రామగిరి, మార్చి 1: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంఘం పట్టణ మహాసభలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు కేఎస్‌రెడ్డి, నాయకులు లెనిన్, గుండె రవి, రాములు, బొడ్డిపల్లి యాదయ్య పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా.. ఒకరు మృతి

● 9 మందికి గాయాలు

మేకల రాములమ్మ (ఫైల్ ఫొటో)

నిడమనూరు, మార్చి 1 : ఆటో అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లి బోల్తా పడింది. దాంతో ఒకరు మృతి చెందగా 9 మంది కూలీలకు గాయాలయ్యాయి. ఈ ఘటన నిడమనూరు మండలం వేంపాడు శివారులో శనివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం కోమటి గూడెం గ్రామానికి చెందిన మహిళా వ్యవసాయ కూలీలు పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి మిర్చి ఏరే పనుల కోసం ఆటోలో శనివారం ఉదయం బయల్దేరారు. వేంపాడు స్టేజీ మూల మలుపు వద్ద ఆటో డ్రైవర్ మేకల నాగరాజు లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోగా ఆటో అదుపుతప్పి రోడ్డు కిందుగా లోతట్టు ప్రాంతంలో దూసుకెళ్లి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న కోమటి గూడెం గ్రామానికి చెందిన మేకల రాములమ్మకు తీవ్రంగా గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆటో డ్రైవర్ మేకల నాగరాజు, కూలీలు అనుముల సుజాత, జొన్నలగడ్డ మానిక, గజ్జి కళమ్మ, గజ్జి జ్యోతి, నక్క శ్రీలత, గజ్జి లక్ష్మమ్మ, గజ్జి సైదమ్మ, నక్క హేమలత, అనుముల కృష్ణయ్యకు గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. రాములమ్మ(50) పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. ఆమె చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందింది. రాములమ్మ ఆటో డ్రైవర్ నాగరాజు తల్లి. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జె.గోపాల్‌రావు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చండూరు,మార్చి 1: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శనివారం పోలీసులు పట్టుకున్నారు. చండూరు ఎస్ఐ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురం మండలం వాచ్చాతండాకు చెందిన వాంకుడోతు శ్రీధర్ చండూరు మండలం కొండాపురం గ్రామంలో 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి నంబర్ లేని టాటా ఏస్ వాహనంలో తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని, ఆటోను స్టేషన్‌కు తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కేతేపల్లి : గుడివాడలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నిడమనూరు : ముకుందాపురంలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నార్కట్‌పల్లి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న నెమ్మాని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

నార్కట్‌పల్లి, మార్చి 1 : మండలంలోని నెమ్మాని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నిసా బేగం బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.హేమలత, జి.మాధవీలత, జె.జ్యోతి పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని గుడివాడ జడ్పీ హెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంవీ శ్రీనివాసులు, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. మమత, ఎస్.కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని తాటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ మేక నాగయ్య, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

నకిరేకల్ : తాటికల్ జడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల : పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

● బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున

మాట్లాడుతున్న బొమ్మరబోయిన నాగార్జున

రామగిరి, మార్చి 1: ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్ప